ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -207 పేజీలు - 08 వెల - 04/- శనివారం 24 మే 2025




# సమష్టిగా పనిచేస్తాం

**: తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల**

**హైదరాబాదులో ఏపీ, తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం**

**హాజరైన నాదెండ్ల మనోహర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చ**

హైదరాబాద్ **మే 23 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం ఇవాళ హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరిగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం కు కేటాయించబడింది. ప్రస్తుతం ఈ భవనంలోని 2వ, 3వ, 4వ, 5వ అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ అద్దెకు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా,మిగతాది 2లో...

# అమరావతి రాజధానిగా గుర్తించండి

## కేంద్రమంత్రులతోసిఎం చంద్రబాబు వరుస భేటీలు



**జితేంద్ర సింగ్‌తో భేటీ..**

**అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ**

**రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ**

**సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ**

**గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి**



న్యూఢిల్లీ,**మే 23 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ నోటిఫై చేసేందుకు రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం కొలిక్కి వస్తుందన్నారు. రాజధాని అభివృద్ధి నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని.. 2027 మార్చిలోపే పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. నాణ్యత, వేగం విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. శుక్రవారం రాత్రి ఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుందని పేర్కొన్నారని, ఇప్పుడా గడువు పూర్తయి అమరావతి రాజధానిగా ఏర్పడినందున.. ఆ విషయాన్ని పేర్కొంటూ చట్టాన్ని సవరించి నోటిఫై చేయాల్సి ఉంటుందని అమిత్ షాకు వివరించానని తెలిపారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే చట్టాన్ని సవరించే అవకాశాలున్నాయని చెప్పారు. హోం మంత్రితో కలిసి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించానన్నారు. జగన్ మద్యం కుంభకోణంపై కూడా యథాప్రకారం చర్చించానని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. మద్యం స్కాంలో అమాయకులను అరెస్టు చేశారని జగన్ అంటున్నారని ప్రస్తావించగా.. దర్యాప్తు సాగుతోందని, నేరస్థుల నిర్ధారణ జరుగుతోందని చెప్పారు.మిగతాది 2లో...

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న లారీ

**: ఆరుగురు దుర్మరణం**


2లో

# మాకు అర్థం కాలేదనుకున్నారా?

## : సజ్జల భార్గవరెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**సోషల్ మీడియా పోస్టుల కేసులో ముందస్తు బెయిల్‌కు నిరాకరణ**

**రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి మధ్యంతర ఊరట కల్పన**

**ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు ఆదేశం**

న్యూఢిల్లీ**మే 23 ఆంధ్ర ప్రగతి :**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగానికి గతంలో కన్వీనర్‌గా వ్యవహరించిన సజ్జల భార్గవరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.
ఢిల్లీలో ఈ కేసుకు సంబంధించిన విచారణ సందర్భంగా, సజ్జల భార్గవరెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఆయన అరెస్టు కాకుండా రెండు వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఈ రెండు వారాల వ్యవధిలోగా సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది.
ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సజ్జల భార్గవరెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిమిగతాది 2లో...

# ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్..



**సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు**

**డీఎస్సీ వాయిదా కోరుతూ పిటిషన్లు దాఖలు**

**పిటిషన్లు కొట్టివేసిన సుప్రీంకోర్టు**

**ఏవైనా సమస్యలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచన**

**జూన్ 6 నుంచి జూలై 6 వరకు డీఎస్సీ పరీక్షలు**

న్యూఢిల్లీ,**మే 23 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) షెడ్యూల్ విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జరుగుతాయని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది.
వివరాల్లోకి వెళితే, ఏపీలో డీఎస్సీ, టెట్ పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని అభ్యర్థిస్తూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

**ఎన్నికలప్పుడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా**

**కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి**

**నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం**

**వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే**

**జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**


2లో

# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు

**కేంద్ర హోంశాఖ సంచలన నిర్ణయం**

**కొడాలి నానిపై ఏపీలో కేసులు!**

**మాజీ మంత్రి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు**

**దేశం విడిచి పారిపోకుండా లుకౌట్ నోటీసులు**



**మే 23 ఆంధ్ర ప్రగతి :**
వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. ఆయన దేశం విడిచి వెళ్లే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో, అన్ని రకాల ప్రయాణ మార్గాలపై నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను కేంద్రం ఆదేశించింది.

# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

## : అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం, కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఏర్పాటు

**హైదరాబాద్‌లో రూ. 200 కోట్లతో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్**

**కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు**

**రైల్వే రక్షణ 'కవచ్' ప్రాజెక్ట్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా నగరంలోనే!**

హైదరాబాద్ **మే 23 ఆంధ్ర ప్రగతి :**
నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం) తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.మిగతాది 2లో...



# ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో తగిన కారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకవేళ అభ్యర్థులకు ఏవైనా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిన డీఎస్సీ, టెట్ షెడ్యూల్ యథావిధిగా అమలవుతుందని స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఈ పరీక్షల నిర్వహణకు మార్గం సుగమమైంది.

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం



**ఒంగోలు,మే 23 ఆంధ్ర ప్రగతి :** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు– వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు– చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

భూమార్గం, వాయుమార్గం, జలమార్గం అనే తేడా లేకుండా అన్నిచోట్లా నిఘా పెట్టాలని ఈ ఆదేశాల్లో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.కొడాలి నానిపై ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయి. వీటిలో కొన్ని కేసుల్లో తీవ్రమైన అభియోగాలున్నాయని, నేరం రుజువైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్న సెక్షన్లు కూడా ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయన విచారణ ప్రక్రియనుంచి తప్పించుకునేందుకు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని కేంద్ర దర్యాప్తు సంస్థలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా వివిధ కేసులలో నిందితులుగా ఉన్న వ్యక్తులు దేశం విడిచి పారిపోతారనే బలమైన అనుమానాలు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి లుకౌట్ సర్క్యులర్‌లను జారీ చేస్తుంటుంది.

ఈ లుకౌట్ నోటీసుల జారీతో కొడాలి నాని కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా కొనసాగుతుంది. విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, దేశ సరిహద్దుల వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులను అప్రమత్తం చేస్తారు. ఆయన విదేశీ ప్రయాణానికి ప్రయత్నిస్తే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశాలుంటాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సమష్టిగా పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య ఇవాళ MOUపై సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతాంగాన్ని కాపాడుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో దీపం–2 పథకం కింద ఒక కోటి పది లక్షల లబ్ధిదారులకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర సివిల్ సప్లై అనుసంధానంతో ఈ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. ఎగుమతుల ప్రోత్సాహంతో రైతులకు నష్టం లేకుండా చూస్తామని పేర్కొన్నారు.

సమావేశంలో చర్చించిన విషయాలు ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని భావిస్తున్నాం... ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి మార్పు తీసుకొస్తాం అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో పౌర సరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మాకు అర్థం కాలేదనుకున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్టుల విషయంలో తీవ్ర అభ్యంతరాలను నమోదు చేసింది. “మీరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదని భావిస్తున్నారా? ఏ ఉద్దేశంతో ఆ పోస్టులు పెట్టారో మేము గ్రహించలేమని అనుకుంటున్నారా? ఆ పోస్టులు సహించరాని విధంగా ఉన్నాయి” అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.

తప్పు ఎవరు చేసినా అది తప్పేనని, అలాంటి చర్యలను వ్యవస్థ ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని, తప్పకుండా శిక్షిస్తుందని స్పష్టం చేసింది. “సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే కేసుల్లో అంత తేలిగ్గా బెయిల్ లభిస్తుందని ఆశించవద్దు. ఒకవేళ అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తారు” అని సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతో హెచ్చరించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వినియోగంపై బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

**(మొదటి పేజీ తరువాయి)**హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన రైల్వే రక్షణ వ్యవస్థ అయిన ‘కవచ్’ ప్రాజెక్టుకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాల ద్వారా హైదరాబాద్ నగరం వ్యవసాయ పరిశోధనలతో పాటు, రైల్వే భద్రతా సాంకేతిక పరిజ్ఞానంలోనూ ఒక ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు నగరానికి మరింత గుర్తింపును తీసుకురావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంపొందిస్తాయని భావిస్తున్నారు.

# అమరావతి రాజధానిగా గుర్తించండి





కొత్తగా ఆమోదించిన క్రిమినల్ లా చట్టాల గురించీ అమిత్ షాతో చర్చించానన్నారు.

రాజధానికి అంత భూమి ఎందుకని జగన్ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. ఆయనకొచ్చిన నష్టమేమిటని నిలదీశారు. ‘హైదరాబాద్ వంటి నగరాల అభివృద్ధి ఎలా జరిగిందో తెలుసుకోవాలి. తెలిసీ తెలియనితనంతో, మూర?త్వంతో ఆయన వ్యాఖ్య లు చేస్తున్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం ఇచ్చేలా నచ్చజెబితే రాజధాని కోసం 29 వేల మంది 34 వేల ఎకరాలు ఇచ్చారు. వారిలో విశ్వాసం కల్పించాం. త్యాగం చేస్తే నష్టపోరని చెప్పాం. రాజధానికి ఏం డబ్బు ఖర్చు పెట్టాం? చరిత్రలో ఇలాంటి ప్రయోగం అమరావతిలోనే సాధ్యమైంది. నేను వ్యక్తులకు సమాధానం చెప్పదలుచుకోలేదు. తెలుగు జాతికి సమాధానం చెప్పదలుచుకున్నా. బెంగళూ రు, హైదరాబాద్ విమానాశ్రయాల కంటే అధునాతన విమానాశ్రయం అమరావతిలో ఏర్పడుతుంది. విశాఖను కూడా ఉత్తమ నగరంగా, ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు కార్యాచరణ పథకం చేపట్టాం’ అని వివరించారు.

జగన్ హయాంలో రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం జరిగిందని, మరమ్మతులు చేయలేనంతగా న ష్టం చేశారని, అభివృద్ధి పూర్తిగా పట్టాలు తప్పిందని చంద్రబాబు చెప్పారు. ఆర్థికంగా వెసులుబాటు లేకుండా చేశారని.. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టి పోయారని.. రూ.9.94 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. చరిత్రలో ఎన్నడూ లేని విధ్వంసాన్ని చేసినందుకు జగన్‌ను ప్రజలు శిక్షించారని.. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కనీవినీ విజయాన్ని తమకిచ్చారని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను పట్టాలపైకి తెచ్చి పునర్నిర్మాణం చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులు మంజూరు చేస్తే.. వేరే కార్యక్రమాలకు మళ్లించారని, దీంతో వాటిని కేంద్రం బ్లాక్ లిస్ట్ చేసిందని.. తామొచ్చాక వాటిలో 74 పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. జల్ జీవన్ మిషన్‌ను అమలు చేయలేదన్నారు. ఒకవైపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తూ.. మరోవైపు అమరావతిలో రాజధానిని నిర్మిస్తూ.. ఇంకోవైపు విశాఖ అభివృద్ధినీ చేపట్టామని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీకి తెచ్చి గాడిలో పెట్టామని, రైల్వే జోన్‌ను ప్రారంభించామని వివరించారు.

పోలవరం ఏపీ స్వప్నమని, తెలుగుజాతికి వరమని చంద్రబాబు అన్నారు. జగన్ డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారని.. గతంలో 400 కోట్లతో నిర్మించిన ఈ వాల్‌ను ఇప్పుడు కొత్తగా రూ.980 కోట్లతో పునర్నిర్మిస్తున్నామని.. రెట్టింపు కంటే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ఆయన చెప్పారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

**వైసీపీ నేత కుమారుడిపై పోలీసులు దుర్మార్గానికి పాల్పడ్డారన్న జగన్**

**థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ ఆరోపణ**

**చంద్రబాబు శిశుపాలుడి మాదిరి తప్పులు చేస్తున్నాడంటూ ట్వీట్**



పల్నాడు **మే 23 ఆంధ్ర ప్రగతి :**

దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎల్లయ్య కుమారుడు హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు? థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా? అని మండిపడ్డారు.

“స్వయంగా టీడీపీ నేత కార్లో హరికృష్ణను తరలించి, స్టేషన్లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్ లో దాచిపెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేయకపోతే అతన్ని ఏం చేసేవారు? ఎవరి ఆదేశాలతో, ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు. ఇది రాజ్య హింస కాదా? ఇక పౌరులకు రక్షణ ఏముంటుంది? ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారా? చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం కాదా?” అని నిలదీశారు.

# రాష్టాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

## జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

సంగారెడ్డి **మే 23 ఆంధ్ర ప్రగతి :** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ



సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేసేందుకు కంకణం కట్టు–కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు– కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు– వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు–న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఐఐఊర, ఇఉర, కఐః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు అందజేయండి

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 23:**
వన్ స్టాప్ సెంటర్ ద్వారా హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందించడంలో మెరుగైన సేవలు అందజేయాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి సమీకృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జి ఐసిడిఎస్ పిడి తేజేశ్వరి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ ను 2024వ సంవత్సరం ఆగస్టు 1వ తేది జిల్లాలో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 32 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల వివరాలను పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సిలింగ్ పొందిన అనంతరం సంబంధిత స్వస్థలాల్లో వారు ఏ పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని ఎప్పటికపుడు విచారిస్తూ ఉండాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు వన్ స్టాప్ సెంటర్ చిరునామా, సిసిఏ నెంబర్లు కూడా ఏర్పాటు చేసేలా చూడాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పిల్లల్లో విద్యార్థి దశ నుండే పోక్సో కేసులపై అవగాహన కల్పించడం ద్వారా కొంత మేరకు కేసుల తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్లిల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయంలో వధువు, వరుడి పుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వీయ రక్షణ కోర్సులను జూన్ లో ప్రారంభించి సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థినిలు, మహిళలు కూడా అందరీ చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, శక్తి టీమ్ ద్వారా అన్ని పాఠశాలలు, కళాశాల లోని విద్యార్థినలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్టకందాల జాతరలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 23:** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ సుంకులమ్మ, జమ్మలమ్మల జాతరకు గ్రామ సర్పంచ్ చింతల నారాయణ ఆహ్వానం మేరకు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ నివాసంలో ఏర్పాటుచేసిన విందు భోజనం కార్యక్రమంలో నాయకులతో, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు చింతలశ్రీనివాసులు, చింతల కుమారస్వామి, టిడిపి సీనియర్ నాయకులు కమ్మ. కోటేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లలో మెరుగైన వసతులు కల్పించండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 23:**
జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డిపో మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ప్రతిరోజూ దాదాపు 1, 20,000 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని బస్టాండ్ లలో అందుకు తగ్గ వసతులను ఏర్పాటు చేయాలని డిపిటిఓ, డిఐఎంఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ బస్టాండ్ లో త్రాగు నీటి సౌకర్యం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం తదితర స మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద బస్టాండ్లలో వాటర్ బబుల్స్ అవసరానికి తగినట్లు అధిక ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా వుంచాలని డిపో మేనేజర్లను సూచించారు. బస్టాండ్ లలో నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అందుకు తగ్గ మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

**-జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 23:**
పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహించే 05 మంది అరెస్ట్.

**-వారి వద్ద నుండి 2,06,000/- స్వాధీనం. -ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్.**



**ఆంధ్ర ప్రగతి చాగలమర్రి మే 23:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై నిఘా దాడులు నిర్వహిస్తూ ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా చాగలమర్రి టౌన్ నందు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహించే వారిని పట్టుకున్న చాగలమర్రి పోలీసులు తేది 23.05.2025 సాయంత్రం 06.00గంటలకు చాగలమర్రి నుండి మల్లెవేములకు వెళ్ళు దారిలో ప్లై ఓవర్ ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశములో 05 గురు వ్యక్తులు ఈ రోజు రాయల్ చాలంజర్స్ బెంగళూరు వి ఎస్ సన్ రైసర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ లో బెట్టింగ్ ఆడుతూ ఉండగా రాబడిన సమాచారం మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ ఉత్తర్వుల మేరకు ఆళ్లగడ్డ రూరల్ సీఐ పర్యవేక్షణ లో చాగలమర్రి ఎస్ఐ మరియు వారి సిబ్బంది సాయంత్రం 06.00 గంటలకు రైడ్ చేసి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 05 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ. 2,06,000/- (అక్షరాల రెండు లక్షల ఆరు వేల రూపాయలు) లను పోలీసులు స్వాధీనము చేసుకోవడమైనది.

**క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ పట్టుబడిన వారి వివరాలు :**

1. బైరెడ్డి మద్దిలేటి రెడ్డి, వయస్సు 42 సం.లు, తండ్రి పేరు:- మద్దిలేటి రెడ్డి, %తీ/శీ% న్యూ బిల్డింగ్స్, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
2. ఖాజీ మహమ్మద్ రఫీ , వయస్సు 37 సం.లు, తండ్రి పేరు:- ఖాజా రసూల్, %తీ/శీ% చిన్నమఖానం, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
3. చాకలి హరికృష్ణ, వయస్సు 35 సం.లు, తండ్రి పేరు:- సుబ్బన్న, %తీ/శీ% వినాయక నగర్, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
4. బుగ్గ బాబా ఫక్రుద్దీన్, వయస్సు 25 సం.లు, తండ్రి పేరు:- మా భాష , %తీ/శీ% బుగ్గ రస్తా, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
5. షేక్ షరీఫ్, వయస్సు 31 సం.లు, తండ్రి పేరు:- రసూల్ , ఆర్/ఓ బుగ్గ రస్తా, చాగలమర్రి గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా.

పై అందరిపైన గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడము జరిగింది. ఇందులో పాల్గొన్న చాగలమర్రి ఎస్ఐ మరియు వారి సిబ్బందిని జిల్లా యస్పి అధిరాజ్ సింగ్ రాణా అభినందించడం జరిగింది.

# లిక్కర్ స్కామ్ లో జగన్ జైలుకు ఖాయం : ఆదినారాయణరెడ్డి

ఆంధ్రప్రదేశ్లో తీవ్ర దుమారం రేపుతున్న లిక్కర్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా, లిక్కర్ స్కాం ఆరోపణలపైనా జగన్ చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన అన్నారు.
జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులే ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక దుస్థితికి అద్దం పడుతున్నాయని ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. అయినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని ఆయన తెలిపారు.
లిక్కర్ స్కాం కేసులో జగన్ జైలుకు వెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఇదే కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ రోజూ మీడియా ముందుకు వచ్చి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా చేశారు.
కాగా, లిక్కర్ స్కాం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల స్పందించిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కాం పేరిట ప్రభుత్వం బేతాళ కథలు చెబుతోందని, అక్రమ కేసులు బనాయించి, అరెస్టులతో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. విద్యుత్ నుంచి ఇసుక వరకు ప్రతీ విషయంలోనూ అవినీతి జరుగుతోందని, ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జగన్ ఆరోపించారు.

# పర్యావరణం పై అవగాహన






**డోన్: మే 23ఆంధ్ర ప్రగతి :** పట్టణంలోని డోన్ రైల్వే స్టేషన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డా. నరసింహ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగులు, ప్రయాణికులు కృషి చేయాలని కోరారు. మొదటి రోజు పర్యావరణ ప్రాముఖ్యత పై రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకై తాము కృషి చేస్తామని రైల్వే ఉద్యోగులు , ప్రయాణికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలు మే 22 నుండి జూన్ 5 వరకు కొనసాగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ రైల్వే స్టేషన్ హెల్త్ ఇన్ స్పెక్టర్ జి. విజయ్ కుమార్, స్టేషన్ మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, కిరణ్, మునిస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో నమాజ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**తిరుమల,ఆంధ్ర ప్రగతి మే 23** టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో నమాజ్ చేసిన వ్యక్తిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుమలలోని కల్యాణవేదికలో గురువారం అన్యమతానికి చెందిన ఓ వ్యక్తి నమాజ్ చేసిన వీడియో బయటకు వచ్చింది. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కారు నెంబరు ఆధారంగా అతన్ని చెన్నైకు చెందిన అబ్బాసగా పోలీసులు గుర్తించినట్టు తెలిసింది. ఇక్కడ నమాజ్ చేయవచ్చా అని సమీపంలోని మరో వ్యక్తిని అడిగిన క్రమంలో చేసుకోవచ్చని చెప్పాడని, దాంతోనే నమాజ్ చేశాడని పోలీసులు ప్రాథమిక విచారణలో తేలినట్టు సమాచారం.


చిత్రలేఖనంలో మెలకువలు నేర్చుకుంటున్న చిన్నారులు.


శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందుతున్న బాలికలు


ఆధునిక నృత్యం లో తర్ఫీదు పొందుతున్న బాలబాలికలు.

# ఉత్సాహభరితంగా సాగుతున్న కళారాధన వేసవి శిక్షణ శిబిరాలు

**-ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తామని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక,సాంస్కృతిక శాఖ.**

**-క్రమశిక్షణతో కళా సాధన చేస్తున్న బాలలు, యువత. -అంకితభావంతో శిక్షణ ఇస్తున్న కోచ్ లు.**

**-వేసవి సెలవులు పిల్లలు సద్వినియోగం చేసుకుంటున్నారని తల్లిదండ్రుల హర్షం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:**
కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న 24 వ "కళా సాధన "లలిత కళలు, మార్షల్ ఆర్ట్స్ క్రీడల వేసవి ఉచిత శిక్షణా శిబిరం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి.

ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు దాదాపు 400 మంది బాల బాలికలు, యువత 30 మంది శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ అంశాలలో కెఎన్ఎమ్ పురపాలక పాఠశాల ఆవరణలో శిక్షణ పొందుతున్నారు. ఆహ్లాదపరిచే శాస్త్రీయ నృత్యాల శిక్షణ ఒకవైపు, ఉల్లాసంగా సాగుతున్న ఆధునిక నృత్య శిక్షణ మరొకవైపు, శాస్త్రీయ సంగీతంలో మెలకువలు నేర్చుకుంటు తమ గాన కళ ను మెరుగు పరుచుకుంటున్న బాలలు, తమ కుంచెలతో రంగు రంగుల బొమ్మలు వేస్తున్న చిన్నారులు, వ్యర్థాలతో ఉపయుక్తమైన అలంకరణలు తయారు చేస్తూ తమ సృజనాత్మక శక్తి కి మెరుగులు పెడుతున్న బాలికలు, చీరలపై పెయింటింగ్ నేర్చుకుంటున్న మహిళలు, సంస్కృత శ్లోకాలు, తెలుగు పద్యాలు నేర్చుకుంటున్న విద్యార్థులు, చదరంగంలో మెలకువలు నేర్చుకునే క్రీడాకారులు, కరాటే, టైక్వాండో మార్షల్ క్రీడలలో ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకుంటున్న బాల బాలికలతో శిక్షణ శిబిరం కళ కళ లాడుతున్నదని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ,కార్యనిర్వాహక కార్యదర్శి మరియు క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ తెలిపారు. కళారాధన గత పాతిక సంవత్సరాలుగా ఒక కరోనా సమయంలో తప్పించి క్రమం తప్పకుండా ప్రతి ఏట ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో బాలలు సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా కు ఆకర్షితులై సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, ఈ శిక్షణా శిబిరాలు పిల్లలను ఆ దారి నుండి మళ్లించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించడానికి, వెలికితీయడానికి ఈ శిబిరాలు తోడ్పడుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు .

నెల రోజుల శిక్షణ తర్వాత ముగింపు ఉత్సవం మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తామని, శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని అందుకు అవసరమైన మేకప్, దుస్తులు, లైటింగ్, సెట్టింగులు అన్ని కళారాధన ఏర్పాటు చేస్తుందని, శిక్షణ పొందిన వారి నుండి ఎటువంటి రుసుము తీసుకోకుండా శిక్షణ శిబిరాలు, ముగింపు ఉత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.


హస్త కళ లలో నైపుణ్య శిక్షణ.


శాస్త్రీయ నృత్యంలో శిక్షణ

## మహానందీశ్వరున్ని దర్శించుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 23:**
మహానందీశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన వేద పండితులు, ఏఈఓ మధు, శ్రీ కామేశ్వరి దేవి సహిత, శ్రీ మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాపిక అందజేయగా,వేదపండితులు వేద ఆశీర్వచనము అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మహానంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట పొలాలకు సాగు తాగునీరు సాధనకై నిధులు మంజూరు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:**
నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని లేబరేషన్ కార్యాలయం ముందు శుక్రవారం వామపక్ష పార్టీలైన న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రఫీ,ఎం సిపిఐ యు జిల్లా కన్వీనర్ పాతకోట లాజరస్ లేబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను గాలికి వదిలేసారని నందికొట్కూరు నియోజకవర్గం లో మిడుతూరు మండలం మెట్ట భూములకు హంద్రీనీవా లెఫ్ట్ ద్వారా నీళ్లు ఇవ్వాలని. ప్రభుత్వాలు మారుతున్న ముఖ్యమంత్రి మారుతున్న ఎమ్మెల్యేలు మారుతున్న ఎంపీలు మారుతున్న నందికొట్కూరు నియోజకవర్గం రైతుల జీవితాలు మారడం లేదని మెట్ట ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని చుట్టూ నీరు ఉన్న రైతులు పొలాల్లో పండించుకునే పరిస్థితి లేదన్నారు మిడుతూరు మండలంలో అలగనూరు రిజర్వాయర్ ఎస్సార్ ఎం సి ఎస్ ఆర్ బి సి హంద్రీనివా సుజలస్రవంతి ద్వారా బ్రాహ్మణ కొట్టుకూరు నుండి నీరు వెళుతున్న ఆ మండలంలో రైతాంగానికి సాగునీరు త్రాగునీరు అందించే పరిస్థితి లేదన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల



హామీలో భాగంగా నందికొట్కూరు పటేల్ సెంటర్లో బహిరంగ సభలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎమ్మెల్యే ఎంపీలను గెలిపిస్తే తక్షణమే మిడుతూరు మండలానికి రైతాంగానికి సాగునీటి తాగు నీటికి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని దానిని నేటి పాలకులు తీర్మానాలు చేస్తున్నాం ముఖ్యమంత్రిని కలిసిన వినతి పత్రాలు ఇచ్చినమని చెప్పడం తప్ప నిధులు మంజూరు చేయించడం లేదన్నారు గత ప్రభుత్వంలో అలగనూరు రిజర్వాయర్ గండిపడిన నిధులు కేటాయించకపోవడంతో నిర్వీర్యమైపోయింది అన్నారు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అలగనూరు రిజర్వాయర్ విధులు కేటాయిస్తామని గొప్పలు చెప్పినటువంటి కూటమి ప్రభుత్వ నాయకులు ఆ వైపు నిధులు మంజూరు చేయడం లేదన్నారు అందువలన వామపక్షాల ఆధ్వర్యంలో రైతులు కవులు రైతులను సమీకరించి ప్రజా పోరు నిర్వహించాలని సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, వేల్పుల ఏసన్న టీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం.

**-బ్రెజిల్ లో జరిగే బ్రిక్స్ సమావేశాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ ఆహ్వానం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 23:**
భారతదేశ చరిత్రలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీ డి పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం లభించింది, బ్రెజిల్ దేశం లో జరిగే 11 వ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు శుక్రవారం ఆహ్వానం అందింది. 2024 లో నంద్యాల పార్లమెంట్ నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన తరువాత కేవలం మొదటి ఏడాదిలోనే గడిచిన ఆగష్టులో ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్ లో



భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించడం, అక్టోబర్ నెలలో యునైటెడ్ నేషన్స్ యు ఎన్ కాన్ఫరెన్సు కు పాల్గొనడం, ఈరోజు జూన్ 3 నుంచి 5వ తారీఖు వరకు బ్రెజిల్ దేశంలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం భారతదేశ తరుపున లోక్సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివాన్ష్ తోనేకూడిన బృందంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. అలాగే జూలై 4 నుండి 6 వరకు జరిగే బ్రిక్స్ అగ్ర సదస్సుకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం వహించడం గర్వకారణం. ఈ బ్రిక్స్ చర్చల సమావేశాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిల్లా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండియు వాహనాల ద్వారానే పంపిణీ చేయాలి

**-సిఐటియు డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:**
ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు 9 రకాల నిత్యవసర సరుకుల ను మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ద్వారానే ప్రజలకు పంపిణీ చేయాలని సిఐటియు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి సాయిబాబా నగర్, టెక్కె, పద్మావతి నగర్, మున్సిపల్ కార్యాలయం, బొమ్మల సత్రం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఎండియు వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కె మహమ్మద్ గౌస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు,ఎండియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా శ్రీనివాసులు తోపాటు ఎండియు ఆపరేటర్లు, అసిస్టెంట్ ఆపరేటర్లు వందమందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, ఎండియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా



శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయంలో వాహనాలను బ్యాంకుల నుండి ప్రతినెల ఈఎంఐ చెల్లిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల ఇంటి దగ్గరికి తీసుకువెళ్తూ ప్రభుత్వం ఏ సరుకులు ఇచ్చిన ప్రజలకు అందించడంలో ఎండిఓ ఆపరేటర్ల సేవలు మెరుగైనవని అటువంటి ఎండియూ ఆపరేటర్లను అర్ధాంతరంగా జూన్ 1 నుండి తొలగిస్తున్నామని చెప్పడం చాలా దురదృష్టకరమని రాష్ట్రంలో ఎండియూ ఆపరేటర్లు 9260 మంది ఉన్నారని వీరికి అసిస్టెంట్లుగా 9260 మంది కార్మికులు ఉన్నారని కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం వలన దాదాపు 20 వేల మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని వీరి మీద ఆధారపడిన 80000 మంది కుటుంబీకులు చాలా ఇబ్బందులు పడుతారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎవరిని తొలగించాలి ఏ వ్యవస్థను నాశనం చేయాలని ఆలోచన చేస్తుంది తప్ప గత ప్రభుత్వ ఆయాయంలో జరిగిన తప్పులను సవరణ చేసి మరింత పటిష్టంగా చేసే ఆలోచన చేయడం లేదని ఇప్పటికే మూడు లక్షల మంది వాలంటీర్లను మద్యం దుకాణాల్లో పనిచేసే 30 వేల మంది కి పైగా ఉద్యోగులను ఇంటికి సాగనంపిందని అన్నారు అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను విడిపించే విధానాలను కొనసాగిస్తుందని అన్నారు గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు తప్పులుంటే సవరణ చేయాలి లేదా తప్పు చేసి ఉంటే ఏ విధంగా సవరించాలి ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలని ఆలోచన చేయాలి తప్ప గత ప్రభుత్వం తప్పు చేసింది అందుకే తొలగిస్తున్నామని చెప్పడం కార్మికులను ప్రజలను మోసం పుచ్చడమేనని సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌరసర అపరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎండియు వాహనాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచన చేయకుండా ఇంటికి సాగనంపడం కూటమి ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనమని కార్మికుల రోడ్డున పడేసే కూటమి ప్రభుత్వ విధానాలను సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎండియు వాహనాలను కొనసాగించాలని, గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని మరింత కొనసాగింపుగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని, లేకపోతే ఎండిఓ వాహన ఆపరేటర్లతో, అసిస్టెంట్లతో, వారి కుటుంబాలతో చలో విజయవాడ కైనా సిద్ధపడతామని కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెడతామని సిఐటియుగా హెచ్చరించారు.

# అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వరుడు

**-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 23:**ప్రకృతి ప్రసాధించిన వరం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వర స్వామి అని, 365 రోజులు ఇంచు తగ్గకుండా మహానంది పుణ్య క్షేత్రం లోని కోనేరుల్లో నీటి ప్రవాహం ఉటూ సుమారు రెండు వేల ఎకరాకు సాగునీరు రైతులకు అందుతూ ఉండడం అద్భుతం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రముఖ శైవ క్షేత్రం మహానందికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కీ ఆలయ అధికారులు సాధర స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానంధీశ్వర స్వామి వార్లను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. వేద పందితులు ఆలయ మర్యాదలతో బైరెడ్డి రాజశేఖరరెడ్డిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వవచన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని షాదిఖాన పక్కన ఉన్న నూతన భవనంలోకి మార్చాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:**డోన్ సబ్ రిజిస్టర్ ఆఫీసును ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా షాది ఖానా పక్కన ఉన్న నూతన భవనము లోకి మార్చాలని సిపిఐ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రిజిస్టర్ అధికారి పివిఎన్ బాబు కి వినతి పత్రం సమర్పిస్తూ,చర్చించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట. రాముడు అధ్యక్ష కార్యదర్శులు భూమిని, శ్రీనివాసులు,బి.శ్రీనివాసులు. సిపిఐ నాయకుడు కరీం. పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. డోంట్ పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్టర్ కార్యాలయం (షాది ఖానా పక్కన) దాదాపు ఒక కోటి రూపాయలు పైగా ప్రభుత్వ నిధులతో భవనం నిర్మించారని స్థానిక రాజకీయాల విభేదాల వల్ల అలాంటి భవనం కాదని డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న భవనానికి మార్చాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రయత్నించడం బాధాకరమని అన్నారు.డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇండ్ల స్థలాలు భూములు రిజిస్ట్రేషన్ లకు రావాలంటే డబ్బులతో కూడిన పని అని బ్యాంకులో చలానా కట్టాలన్న ఇతర ప్రభుత్వ సంబంధించిన పనులు చేపించుకోవాలన్నా పట్టణ మధ్యలో అన్ని ఎమ్మార్వో. బ్యాంకులు. పోలీస్ స్టేషన్ . ఇతర ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న చోటనే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉంటే బాగుంటుందని రాజకీయాల లబ్ధి కోసము ప్రజలకు ఇబ్బంది కలిగించే పద్ధతి మానుకోవాలని తెలియజేస్తూ ఈ విషయంపై నంద్యాల జిల్లా రిజిస్టర్ అధికారి పివిఎన్ బాబు గారికి సంబంధించిన విషయాలన్నీ తెలియజేయడం జరిగిందని ఆయన సానుకూలంగా మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి చర్చించి అందరికీ అనుగుణంగా ఉన్నచోటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పై నాయకులు తెలిపారు.

# యోగ వ్యాయామాలు చెయ్యండి..
## ఆరోగ్యాన్ని ఆత్మసౌందర్యాన్ని పెంపొందించుకోండి.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 23 :**
ప్రస్తుత అధునిక యుగం లో అందరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగ వ్యాయామాలు చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రస్తుత సమాజం లో సామాన్య ప్రజలను జాగృత పరచవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఎంతైన ఉన్నది. యోగభ్యాసం వల్ల మంచి ఆరోగ్యం తో పాటు శారీరక దృఢత్వం, మానశిక శాంతి, అత్మశాంతి లభిస్తుంది. కావున ప్రతి ఒక్కరు తమ దినచర్య లో ఖచ్చితంగా యోగ ,వ్యాయామాలు,ధ్యానం చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. యోగా చెయ్యడం వల్ల తమ ఆరోగ్యాన్ని ఖర్చు లేకుండా కాపాడుకోవచ్చును. నేడు మన నిత్యజీవితం లో మనం పీల్చే గాలి, తినేతిండి, ప్రయాణించే ప్రదేశాలు ,ఉండే పరిసరాలు అన్ని కాలుష్యంతో, కలుషితంతో కూడుకున్నవే. దీని వల్ల వ్యాధుల ప్రాబల్యం ఎక్కువైనది. వీటిని ఎదుర్కోవాలంటే ఖచ్చితంగా యోగా భ్యాసాల వల్లనే సాధ్యమైతుంది. యోగ చెయ్యడం వల్ల శరీరంలో మార్పులు కన్పిస్తాయి. శరీరం తేలిక కావడం మానసికంగా బాధపడేవారికి పూర్తిస్థాయి లో మనోధైర్యంతో మనస్సు ఉత్సాహంగా ఉండటం జరుగుతుందని సామాజిక కార్యకర్త పి.


పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

మహమ్మద్ రఫి తెలిపారు. అందువల్ల శరీరానికి శక్తి నిచ్చె యోగాజీవితాన్ని దివ్యజీవణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.
యోగ అనేది మనలో అంతర్లీనంగా ఉండే శక్తిని సమతుల్యమైన పద్ధతిలోమెరుగుపరచుకోవడానికి లేక అభివృద్ధి చేసుకోవడానికి ఉపకరించే ఒక క్రమశిక్షణ వంటిది. కీలకమైన స్వయం అనుభూతిని సాధించుకోవడానికి ఇది ఒక మార్గాన్ని చూపిస్తుంది.యోగా అంటే అంతరాత్మను విశ్వాత్మ తో ఐక్యం చేసే మార్గమని చెప్పవచ్చు. యోగ %-% విశ్వవ్యాప్తంగా ఆచరించే ఒక క్రమశిక్షణ ,సంస్కృతి, జాతీయత, వర్గం, కులం, మతం, విశ్వాసం, లింగబేధం, వయసు మరియు శారీరక స్థితితో నిమిత్తంలేని, సాధన చేయడానికి మరియు అన్వయించుకోవడానికి కూడా యోగ ఒక విశ్వవ్యాప్తంగా యోగ్యత కల సత్ప్రవర్తనతో కూడి వుండే సాధన. రోజువారీ, ఒక క్రమపద్ధతిలో సాధన చేయడం వల్లనే శరీరాన్ని, మనసునూ ఉన్నత స్థితికి చేర్చడానికి ఇది ఒక విధమైన ఒరవడిని సృష్టిస్తుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మనసును శిక్షణ ద్వారా లగ్నం చేస్తూ, అంతరాత్మను పరిశుద్ధం చేయడం ద్వారా ఉన్నత స్థితిలో ఉన్న అంతరాత్మ యొక్క అనుభూతిని పొందడానికి సాధకుడిలో తీవ్రమైన మనోవాంఛ, కోరిక ఉండవలసి ఉంటుంది. యోగా అనేది పురాతన భారతీయ సాంప్రదాయం మరియు మానవాళి అపూర్వమైన నిధి. యోగ అనేది మనస్సు మరియు శరీర ఏకత్వాన్ని ఉద్ఘాటిస్తుంది. ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు పవిత్రమైన మార్గం. ఇది వ్యాయామం కాదు. ఇది మిమ్మల్ని మీరు, మనల్ని మనం తెలుసుకోవడానికి సహాయపడే జీవన మార్గమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# మహానాడు ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే23:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సభ ఏర్పాట్లు, వసతి, రవాణా, భద్రత, పార్కింగ్, మీడియా సదుపాయాలపై సమన్వయ కమిటీ సభ్యులకు కడప జిల్లా ముఖ్య నేతలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చర్చిస్తూ అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు ఈ సంవత్సరం మే 27, 28, 29 తేదీల్లో దేవుని గడప కడప జిల్లా పబ్బాపురంలో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు లక్షలాది మంది హాజరవ్వుతున్న ఈ మహాసభను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. మహానాడు తొలి రెండు రోజులు ప్రతినిధుల సభలు, మూడవ రోజు బహిరంగ సభ జరగనున్నాయన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ సభలకు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ఏర్పాట్లను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టినట్లు మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన.

**-యోగా చేయడం ద్వారా మీ పనులలో చురుగ్గా ఉంటూ అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 23:**


జిల్లా పోలీస్ కార్యాలయంలో మైదానం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ యోగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా తీసుకునే ఆహారం లాగానే యోగాను కూడా మన దినచర్యలో భాగంగా చేసుకోవాలి. మనిషి క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగాను చేర్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని, చేసే పనులు చురుగ్గా చేయగలరు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలి.ప్రతి మనిషి జీవనశైలిలో ఒత్తిడి లు వంటివి ఉండవనన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ,రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ గారు ,మరియు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యం,దేశ సమగ్రత పరిరక్షణకై జరుగు సదస్సును జయప్రదం చేయండి

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ మే 23:**
పహల్ గాం లో ఏప్రిల్ 22న 26 మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొనడం జరిగింది. ఉగ్రవాద దాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి ప్రజలందరినీ ఒక తాటిపై నిలిపిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల నాయకులు చంద్ర వారి వెంకటేశ్వర్లు లు అన్నారు.

శుక్రవారం పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఉగ్రవాద వ్యతిరేక పోరాటమా? అమెరికాకు లొంగుబాటా? మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణకై ఈ నెల 26న పట్టణంలోని థెరిస్సా కాలేజీలో జరుగు సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి గారు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది ఇందులో నేపాలకు చెందిన ఒకరు




మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి మధుసూదన్ రావు గారు బలైనారు. ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజనను తీసుకురావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారు. మన విదేశాంగ కార్యదర్శి మతపరమైన విభజన తీసుకురావడానికి ఈ ఉగ్ర దాడి జరిగిందని స్పష్టంగా ప్రకటించారు. దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి పథకాన్ని వమ్ము చేశారు మతోన్మాద శక్తులకు ఇది నచ్చలేదు ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ భారత ప్రభుత్వం అమలు చేసింది కానీ కొన్ని శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడి వేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి ఒక బుద్ధితో మతోన్మాదం ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరుస్తున్నారు. ఇలాంటి శక్తుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని వారు కోరారు కులం మతం జాతిభేదం లేకుండా మన సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతకంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఉగ్రవాద కాల్పుల నుండి బయటపడిన వారిని కాపాడింది ముస్లిం సోదరులేనని బాధితులు బహిరంగంగా ప్రకటించారు ముస్లింలు అంటే ఉగ్రవాదులు కాదని వారు అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏ కోన్ ముఖంగా ఖండించాయి. అయినప్పటికీ ముస్లింలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విద్వేషపూరితమైన ప్రచారం కొనసాగుతున్నది. ఆ పేరుతో అనేకచోట్ల మైనారిటీలపై మతోన్మాదం ముష్కరులు దాడి చేస్తున్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీసి పక్కదారి పట్టించేటువంటి చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించకూడదని టెర్రరిస్టుల హత్యాకాండను వారి ఉద్వేశ పూరిత భావజాలాన్ని మెజార్టీ మతోన్మాదంతో ఎదుర్కోలేరు. ప్రజల సమైక్యత పైన లౌకిక విలువల పైన ఆధారపడి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం సాగాలని వారు కోరారు. ఈ తరుణంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు పట్టణంలోని తెరిస్సా కాలేజీలో జరుగు సదస్సుకు పట్టణంలోని ప్రజలు మేధావులు లౌకికవాదులు సమైక్యతవాదులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు సిపిఎం పార్టీగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డి రామ్ నాయక్ వీరన్న,మాభాష తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో దారుణ ఘటన

## నాలుగేళ్ల బాలికపై అత్యాచారం..హత్య



**కడప,మే 23 ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం వెలుగు చూసింది.. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేశాడో కామాంధుడు. చిన్నారిని అత్యాచారం చేసి.. హత్య చేసి.. ఆ తర్వాత కంపచెట్లలో పడేసి వెళ్లిపోయాడా దుండగుడు. శుక్రవారం నాడు నాలుగేళ్ల చిన్నారిని రేప్ చేసి.. చంపి ముళ్లపొదల్లో వేసిన దారుణ ఘటన మైలవరంలోని కంబాలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మొరగుడి గ్రామానికి చెందిన ఓ వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు-స్థానికులు తెలిపారు. ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే, నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలని స్థానికులు డిమాండ్ చేసారు.. చిన్నారిని రేప్ చేసి హత్య చేసిన ఘటనపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ మధ్యకాలంలో కొంతమందిలో మానవత్వం పూర్తిగా నశించిందన్న ఆమె.. ఇటు-వంటి వారిని ప్రభుత్వం క్షమించదని హెచ్చరించారు.. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశాం.. ఇటు-వంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది... ఎవరైనా బాలికలను టచ్ చేయాలంటే వణికేలా యాక్షన్ ఉంటుందన్నారు.

# చిన్న గల్లీలు... పెద్ద ప్రమాదాలు !

**మే 23 ఆంధ్ర ప్రగతి :**
వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా



మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించుకోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు,
ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

## అక్కడి ప్రభుత్వం,ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి -నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,మే 23 ఆంధ్ర ప్రగతి :**
దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జై శంకర్ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా
పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలుసని వెల్లడించారు.



అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుందన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని భారత్ తోసిపుచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ అంశంలో మూడో ప్రమేయాన్ని తాము అంగీకరించబోమని కూడా మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు.
పాకిస్థాన్‌తో ఉగ్రవాదం, పివోకెలపైనే తమ చర్చలు ఉంటాయని అన్నారు.

# నేనూ ఈడి బాధితుడినే

## శివసేన ఎంపి సంజయ్ రౌత్

**ముంబయి, మే 23 ఆంధ్ర ప్రగతి :**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి బాధితుల్లో తానూ ఉన్నానని శివసేన ఎంపి సంజయ్ రౌత్ అన్నారు. బిజెపి మరియు ప్రధాని మోడీల ఆయుధమని రౌత్ వ్యాఖ్యానించారు. తన నివాసంపై కూడా ఈడి దాడులు నిర్వహించిందని, తాను ఈడి బాధితుడినని అన్నారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్ఎంఎసి)పై మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడి దర్యాప్తును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కేంద్ర ఏజన్సీ అన్ని పరిధులను దాటుతోందని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్న సంగతి



తెలిసిందే. ఈ తీర్పుపై శుక్రవారం సంజయ్‌రౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం పేర్కొన్నట్లు ఈడి అన్ని హద్దులను దాటుతోంది. నేను కూడా ఈడి బాధితుడినే. నాలాంటి వారు చాలామంది ఉన్నారు. ఈడి అనేది బిజెపి, ప్రధాని, అమిత్‌షాల ఆయుధం. ఈడి ఉన్నంత కాలం మోడీ–షాల ద్వయం, బిజెపి ఉంటాయి' అని అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్‌ని రాహుల్ గాంధీ ప్రశ్నించడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలో తప్పు లేదని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. రాహుల్ మాత్రమే కాదు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు.

# లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

## లేనిపోని ఆరోపణలతో అబద్దాలు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్

**అమరావతిమే 23 ఆంధ్ర ప్రగతి :**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా



డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పొరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు– దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్ లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

**ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు**

**సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు**

**పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు**



**ఢిల్లీమే 23 ఆంధ్ర ప్రగతి :**
భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూదిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టు , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతేకాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో ముంబై ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా హాఫీజ్ వ్యవహరించడమే కాకుండా.. భారత్, అమెరికాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంలో సిద్ధహస్తుడన్న సంగతి అందరికీ తెలిసిందే.

# వాళ్ల ఇష్టం, నాకు సంబంధం లేదు

## రోహిత్, విరాట్ రిటైర్మెంట్‌పై గంభీర్



స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే టీమ్ఇండియా వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ల రిటైర్మెంట్‌పై టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తొలిసారి స్పందించాడు. మరి ఆయన ఏమన్నాడంటేరోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను టెస్టు ఫార్మాట్‌లో భర్తీ చేయడం కష్టమైన పనే అని గంభీర్ పేర్కొన్నాడు. కానీ, యువతరం వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపాడు. 'జట్టులో ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి ఏర్పడింది. అయితే కొత్త వాళ్లు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు ఇది మంచి ఛాన్స్. రోహిత్, విరాట్ లేకుండా ఆడటం మాత్రం కాస్త కష్టమైన పనే' అని గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. టీమ్ఇండియా ఇటీవల స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని గుర్తు చేశాడు.' ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరమయ్యాడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు దూరమైతే, జాతీయ జట్టుకు ఆడడానకి మరొకరికి ఛాన్స్ లభిస్తుంది. ఆ అవకాశం కోసం ఎదురుచూసే ఇతర ప్లేయర్లు ఉంటారని నేను నమ్ముతా' అని గంభీర్ చెప్పాడు. కాగా, రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటన వాళ్ల వ్యక్తిగత నిర్ణయమని గంభీర్ అన్నాడు. ప్లేయర్లపై ఒత్తిడి తీసుకొచ్చే హక్కు సెలెక్షన్ కమిటీకి, మేనేజ్‌మెంట్‌కు లేదని గంభీర్ స్పష్టం చేశాడు. రోహిత్ రిటైరైన నేపథ్యంలో టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్‌గా ఎవరు నియమితులవుతారోనని ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కానీ, మేనేజ్‌మెంట్ ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదు. ఇక జూన్ 13న ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఒక వార్మప్ సహా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు శనివారం జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.

# మూడు టెస్ట్‌లకే బుమ్రా..



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నేడు ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్-ఏ తరపున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది. భారత పేస్ విభాగాన్ని జస్ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా.. బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్ట్‌లు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు. వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.

## మరో రికార్డు ముంగిట

# సూర్య కుమార్ యాదవ్



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఐపీఎల్ 2025లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మే 21న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. సూర్యకుమార్ యాదవ్ అర్థ సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. ఈ సీజన్‌లో సచిన్ టెండూల్కర్ 15 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ కేవలం 36 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరఫున ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటివరకు క్రికెట్ దేవుడిగా పరిగణించబడే సచిన్ టెండూల్కర్ పేరు మీద నమోదైంది. 2010 ఐపీఎల్ ఎడిషన్‌లో సచిన్ టెండూల్కర్ మొత్తం 618 పరుగులు చేశాడు. ఆ సమయంలో సచిన్ అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించి ఐదు అర్థ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ 47.53 సగటుతో, 132.61 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ రికార్డు చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఏ బ్యాటర్ కూడా దానిని బ్రేక్ చేయలేకపోయారు. అయితే 2023 సంవత్సరంలో సూర్యకుమార్ యాదవ్ ఈ రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. ఈ సీజన్లో సూర్యకుమార్ యాదవ్ 16 మ్యాచ్‌ల్లో 605 పరుగులు చేశాడు. కానీ 618 పరుగులను చేరుకోలేకపోయాడు. ఈ సీజన్ గురించి చెప్పాలంటే సూర్యకుమార్ యాదవ్ ఈ సారి కూడా గొప్ప ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు సూర్యకుమార్ యాదవ్ 13 మ్యాచ్‌ల్లో 583 పరుగులు చేశాడు. అందులో సూర్యకుమార్ యాదవ్ సగటు 72.87, 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేయడానికి సూర్యకు ఇప్పుడు ఇంకా 36 పరుగులు మాత్రమే చేయాలి. లీగ్ దశలో వారికి ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అందులో సూర్యకుమార్ యాదవ్ 600 మార్కును దాటగలడు. దీని తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును తన పేరిట నమోదు చేసుకునే సువర్ణావకాశం కూడా సూర్యకు లభిస్తుంది. ఈ క్రమంలో సచిన్ రికార్డును బ్రేక్ చేయగలడా అనేది ఆసక్తికరంగా మారింది.

# టెస్టులకు మాథ్యూస్ వీడ్కోలు

## బంగ్లాతో తొలి టెస్టే ఆఖరిది



కొలంబో: శ్రీలంక వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ టెస్టులకు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాడు. బంగ్లాదేశ్‌తో గాలె వేదికగా వచ్చే నెల 17 నుంచి జరిగే తొలి టెస్టే తన కెరీర్‌లో ఆఖరిదని తేల్చాడు. ఇక పరిమిత ఓవర్లలో జట్టు కోరుకుంటే అందుబాటులో ఉంటానని ప్రకటించాడు. 2009లో గాలె మైదానంలోనే 37 ఏళ్ల మాథ్యూస్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. 17 ఏళ్లుగా శ్రీలంకకు ఆడడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. మాథ్యూస్ 118 టెస్టుల్లో 16 శతకాలు, 8,167 పరుగులతో పాటు 33 వికెట్లు తీశాడు. 34 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. సంగక్కర, జయవర్ధనె తర్వాత ఈ ఫార్మాట్‌లో ఎక్కువ పరుగులు సాధించిన లంక బ్యాటర్‌గా మాథ్యూస్ కొనసాగుతున్నాడు.

# ఇషాన్ షో



## చెలరేగిన సన్‌రైజర్స్ బౌలర్లు

## బెంగళూరుకు ఝలక్

## పోరాడిన సాల్ట్, విరాట్

## 48 బంతుల్లో 94 నాటౌట్

టాప్-2 స్థానాల కోసం పోటీ పడుతున్న గుజరాత్, బెంగళూరు జట్లకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించిన టీమ్స్ ఝలక్ ఇస్తున్నాయి. గిల్ సేన లఖ్‌నవూ చేతిలో ఓడినట్టుగానే.. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ స్థాయికి తగ్గ ఆటతీరుతో అదరగొట్టింది. ఇషాన్ కిషన్ (48 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 94 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. భారీ ఛేదనను దీటుగా ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు చివర్లో బౌలర్లు చెక్ పెట్టారు. దీంతో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రైజర్స్ 42 రన్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలిస్తే టాప్‌లోకి వెళ్లేది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 231 పరుగులు చేసింది. అభిషేక్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 34) రాణించారు. షెఫర్డ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 19.4 ఓవర్లలో పరుగులు చేసింది. సాల్ట్ (32 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 62), విరాట్ (25 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 43) మాత్రమే ఆకట్టుకున్నారు. కమిన్స్‌కు మూడు, ఎషాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఇషాన్ నిలిచాడు.

16 పరుగులు..7 వికెట్లు: భారీ ఛేదనను ఆర్‌సీబీ ఆత్మవిశ్వాసంతో మొదలెట్టి పేలవంగా ముగించింది. ఓపెనర్లు విరాట్, సాల్ట్.. రైజర్స్ బౌలర్లను ఆరంభం నుంచే దీటుగా ఎదుర్కొన్నారు. ఈ జోడీ చక్కటి వేదికను ఏర్పరిచినా ఆఖరి ఐదు ఓవర్లలో 16 పరుగులకే 7 వికెట్లను కోల్పోయిన జట్టు మ్యాచ్‌ను కూడా చేజార్చుకుంది. విరాట్ వరుస బౌండరీలతో ముందు జోరు చూపాడు. ఆరో ఓవర్‌లో విరాట్ 6 సాల్ట్ 4,6తో 17 రన్స్ రాగా పవర్‌ప్లేను 72 రన్స్‌తో ముగించింది. అయితే చక్కగా కుదురుకున్న విరాట్‌ను హర్ష్ దూబే అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 80 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ ఆ తర్వాత సాల్ట్ ఎడాపెడా షాట్లతో విజృంభించాడు. దీంతో 27 బంతుల్లోనే అతడి ఫిఫ్టీ పూర్తయ్యింది. ఈ దశలో వరుస ఓవర్లలో మయాంక్ (11), సాల్ట్ వికెట్లను కోల్పోవడం దెబ్బతీసింది. జితేశ్-పటీదార్ (18) కాసేపు నిలదొక్కుకుని నాలుగో వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ఇక డెత్ ఓవర్లలో రైజర్స్ బౌలర్లు అదరగొట్టారు. 16వ ఓవర్‌లో పటీదార్ రనౌట్‌తో పాటు షెఫర్డ్ డకౌట్ కాగా తర్వాతి ఓవర్‌లోనే జితేశ్‌ను కోల్పోవడంతో ఆర్‌సీబీకి ఆశల్లేకుండా పోయాయి.



ఇషాన్ దూకుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ ఓ పక్క వికెట్లు కోల్పోయినా.. పరుగుల వేట మాత్రం ఆపలేదు. ఇషాన్ కిషన్ కీలక ఇన్నింగ్స్‌తో మెరవగా.. నితీశ్ (6) మినహా కీజులోకి వచ్చిన ప్రతీ బ్యాటర్ అతడికి తమ వంతుగా సహకరించారు. దీంతో ఆరంభం నుంచే స్కోరు బోర్డు 11 పరుగుల రన్‌రేట్‌తో దూసుకెళ్లింది. మధ్యలో కాస్త నెమ్మదించినా, చివరి మూడు ఓవర్లలో 43 రన్స్‌తో భారీ స్కోరందుకుంది. ఓపెనర్లు అభిషేక్, హెడ్ (17)ల ధాటికి 3.3 ఓవర్లలోనే 50 పరుగులు సాధించింది. పవర్‌ప్లేలోనే ఈ జోడీ వెనుదిరిగినా అప్పటికే 71/2 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. ఆ తర్వాత ఇషాన్ బాధ్యత తీసుకుని క్లాసెన్ (24)తో మూడో వికెట్‌కు 48 పరుగులు జోడించాడు. తొమ్మిదో ఓవర్‌లో ఇషాన్ రెండు ఫోర్లు, క్లాసెన్ ఓ ఫోర్‌తో స్కోరు వందకి చేరింది. అయితే అదే ఓవర్‌లో క్లాసెన్‌ను స్పిన్నర్ సుయాష్ అవుట్ చేశాడు. అనికేత్ (26) 11వ ఓవర్‌లో 6,4,6తో 19 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనూ అతడు సిక్సర్ బాదినా క్రునాల్‌కు చిక్కాడు. అటు పది ఇన్నింగ్స్ తర్వాత ఇషాన్ 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. నితీశ్ నిరాశపర్చినా అభినవ్ (12), కమిన్స్ (13)తో కలిసి ఇషాన్ చివర్లో జోరు చూపాడు. ఇక ఆఖరి ఓవర్‌లో 6,4 బాదిన ఇషాన్ తన సెంచరీకి ఆరు పరుగుల దూరంలో నిలవాల్సి వచ్చింది. ఏడో వికెట్‌కు ఇషాన్-కమిన్స్ అజేయంగా 43 పరుగులు జోడించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కార్తిక్ రాజు హీరోగా 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'




రీసెంట్ సెన్సేషన్ 'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (%KNR%), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు.

'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు.

# 'స్పిరిట్' నుంచి దీపికా పదుకునే ఔట్... రుక్మిణి ఇన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో కథానాయికగా తొలుత బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకునేను ఎంపిక చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో కన్నడ నటి రుక్మిణి వసంత్‌ను తీసుకునే అవకాశాలపై చిత్ర బృందం చర్చిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.'కల్కి 2898 ఏడీ' సినిమా ద్వారా ప్రభాస్‌తో కలిసి నటించిన దీపిక, 'స్పిరిట్'లో కూడా ఆయన సరసన కనిపించనుందని అభిమానులు ఎంతగానో ఆశించారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి దీపిక కొన్ని షరతులు విధించినట్లు, అవి నిర్మాతలకు ఆమోదయోగ్యంగా లేకపోవడంతోనే ఆమె ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. రోజుకు 8 గంటల పనివేళలు, రూ. 20 కోట్ల భారీ పారితోషికం, సినిమా లాభాల్లో వాటా వంటి డిమాండ్లతో పాటు, తెలుగులో డైలాగులు చెప్పేందుకు ఆమె నిరాకరించారన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఈ షరతులపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఇవి సమంజసమేనని అంటుంటే, మరికొందరు మరీ ఎక్కువని వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, ఇటీవల దీపిక తల్లి కావడంతో, కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి, మాతృత్వానికి సమయం కేటాయించాలనే ఆలోచన కూడా ఈ నిర్ణయానికి ఒక కారణంగా చెబుతున్నారు.ప్రస్తుతం దీపిక స్థానంలో 'స్పిరిట్' చిత్ర బృందం కన్నడ నటి రుక్మిణి వసంత్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. రుక్మిణి వసంత్ 2019లో 'బిర్బల్ ట్రిలాజీ' అనే కన్నడ సినిమాతో నటిగా పరిచయమయ్యారు. 2023లో విడుదలైన 'సప్త సాగరదాచే ఎల్లో' (సైడ్ ఏ %ఆ% సైడ్ బీ) చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు, ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు కూడా లభించింది. తెలుగులో కూడా నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే సినిమాతో రుక్మిణి ప్రేక్షకులకు పరిచయమైనప్పటికీ, ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. 'స్పిరిట్' వంటి భారీ చిత్రంలో అవకాశం వస్తే, రుక్మిణి కెరీర్‌కు ఇది పెద్ద బూస్ట్ అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బీస్ట్ మోడ్ లో శివాత్మిక



హీరోయిన్ అంటే ఎవరైనా సరే తప్పనిసరిగా ఫిట్‌నెస్ మెయిన్‌టెయిన్ చేయాల్సిందే. ప్రస్తుతం సినిమాల్లేవు కదా అని ఇష్టమొచ్చినట్టు తిని కూర్చోడానికి లేదు. అందుకే హీరోయిన్లు ప్రతీరోజూ జిమ్ చేస్తూ తమ బాడీని ఫిట్ గా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. టాలీవుడ్ లో ఎంతోమంది ఫిట్‌నెస్ ఫ్రీక్స్ ఉండగా ఇప్పుడు ఆ లిస్ట్ లోకి యాంగ్రీ హీరో రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా చేరింది. ఆనంద్ దేవరకొండతో కలిసి దొరసాని సినిమాతో వెండితెర అరంగేట్రం చేసిన శివాత్మిక రాజశేఖర్ చివరిగా రంగ మార్తాండలో కనిపించింది. ఆ సినిమా తర్వాత శివాత్మిక మరో సినిమాను అనౌన్స్ చేసింది లేదు. అయితే శివాత్మిక సిల్వర్ స్క్రీన్ కు దూరంగా ఉన్నప్పటికీ సినీ ఇండస్ట్రీకి మాత్రం దూరం కాలేదు. తాజాగా శివాత్మిక షేర్ చేసిన జిమ్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బ్లాక్ షార్ట్, బ్లాక్ కలర్ ఫుల్ స్లీవ్స్ టీ షర్ట్ వేసుకుని శివాత్మిక జిమ్ వీడియోను పోస్ట్ చేస్తూ దానికి ప్రెట్టీ లిటిల్ జిమ్ మర్డర్ అనే క్యాప్షన్ ను రాసుకొచ్చింది. ఈ వీడియోలో శివాత్మిక బీస్ట్ మోడ్ లో బరువులతో స్క్వాట్స్ చేయడం పెద్ద విషయమేమీ కాదన్నట్టు చేసి అందరినీ ఆకర్షించింది. వీడియోలో శివాత్మిక ఎనర్జీ, తన ఫోకస్ అందరినీ తన వైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. దాంతో పాటూ లెగ్ మెషీన్ తో మరో క్లిప్ ను కూడా శివాత్మిక దానికి జోడించి జిమ్ లో తను పడే కష్టాన్ని అందరికీ తెలిసేలా చేసింది. అయితే శివాత్మిక జిమ్ వీడియో మనం రెగ్యులర్ గా చూసే బాలీవుడ్ భామల జిమ్ వీడియోలా లేదు. ఈ వీడియోలో శివాత్మిక ఎలాంటి మేకప్, గ్లామరస్ లుక్ లో కాకుండా పూర్తిగా చెమటలతో కనిపిస్తూ తన పోస్ట్ ను మరింత స్పెషల్ గా మార్చింది.

# డైరెక్టర్ బాబీకి చిరు కానుక



మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.

# మెగా హీరోలు టార్గెట్ గా సుజిత్ యూనివర్స్!



కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తీసుకొచ్చిన సినిమాటిక్ యూనివర్స్ ఎల్ సీయూ స్ఫూర్తితో మరింత మంది యూనివర్స్ లో క్రియేట్ చేస్తున్నారు. టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కూడా పీసీయూ అంటూ తన యూనివర్స్ ని క్రియేట్ చేసుకున్నాడు. అలాగే నాగవంశీ నిర్మాత అయినా క్రియేటివ్ విభాగంలో ఆయన ఇన్వాల్వ్ అవుతున్నాడు. ఈ క్రమంలోనే వచ్చిన ఐడియానే 'మ్యాడ్' ఫ్రాంచైజీని , డీజే టిల్లు ఫ్రాంచైజీని ఓ యూనివర్స్ గా క్రియేట్ చేయాలన్నది.ఇదింకా ఆలోచన దశలో ఉంది. అందుకు ఆయన దర్శకులు ఒప్పుకుంటేనే సాధ్యమవుతుంది. రిషబ్ శెట్టి కూడా యూనివర్స్ క్రియేట్ చేయాలనే ఆలోచనలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ యంగ్ సంచలనం సుజిత్ కూడా యూనివర్స్ ఆలోచనలో ఉన్నట్లు లీకైంది. ప్రస్తుతం ఆయన పవన్ కళ్యాణ్ హీరోగా 'ఓజీ' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఓజీ 2' కూడా ఉంటుందని మొదటి నుంచి వినిపిస్తుంది.ఇది గ్యాంగ్ స్టర్ స్టోరీ కావడంతో 'ఓజీ' పేరిట యూనివర్స్ ని క్రియేట్ చేసి అందులో మెగా హీరోలందర్నీ భాగం చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు లీకులందుతున్నాయి. 'ఓజీ 2' ఉన్నా? అందులో ఎలాగూ పవన్ కళ్యాణ్ నటించడు. కాబట్టి 'ఓజీ 2'ని మరో మెగా హీరోతో చేయాలన్నది ప్లాన్ అట. ఈ నేపథ్యంలో పార్ట్ లో కి మెగాస్టార్ చిరంజీవి ఎంటర్ అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.చిరు కాకపోతే రామ్ చరణ్ రంగంలోకి దిగొచ్చు. అదే కాంపౌండ్ లో వరుణ్ తేజ్, సాయితేజ్, వైష్ణవ్ తేజ్ కూడా ఉన్నారు. కాబట్టి గ్యాంగ్ స్టర్ కాన్సెప్ట్ పేరిట యూనివర్స్ క్రియేట్ చేసి వరుసగా మెగా హీరోలతో సినిమాలు చేస్తే? ఎలా ఉంటుంది? అన్న కొత్త ఐడియాతో సుజిత్ ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తేలాలి

# ఈ స్టార్‌డమ్ ఎంతో ఇబ్బందిగా ఉంది



మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ థగ్ లైఫ్. జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ను బాగా వేగవంతం చేసింది. అందులో భాగంగానే చిత్ర యూనిట్ తెలుగు మీడియా ముందుకొచ్చింది. ఈ ఈవెంట్ లో కమల్ హాసన్ తో పాటూ శింబు, మణిరత్నం, త్రిష, అభిరామి, అశోక్ శెల్వన్, నాజర్, తనికెళ్ల భరణి పాల్గొన్నారు. తెలుగు ఆడియన్స్ తనకెంతో స్పెషల్ అని, తన మొదటి సినిమా మన్మథకు తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ ను ఇప్పటికీ మర్చిపోలేనని, ఇప్పట్నుంచి గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తానని, ఓజి నుంచి త్వరలోనే సాంగ్ రాబోతుందని, ఆ సాంగ్ ను తమన్ చాలా గొప్పగా కంపోజ్ చేశాడని, పవన్ కళ్యాణ్ కోసం సాంగ్ పాడటం ఎంతో ఆనందంగా ఉందని శింబు ఈ సందర్భంగా తెలిపాడు. ఈ సందర్భంగా కమల్ తో తన ప్రయాణాన్ని మణిరత్నం గుర్తు చేసుకున్నారు. నాయకన్ తో మొదలైన తమ జర్నీ థగ్ లైఫ్ వరకు కొనసాగుతూనే వస్తుందని చెప్పారు. తాను మొదటిసారి కమల్ తో వర్క్ చేసింది నాయకన్‌లో అని, మౌనరాగం సినిమా పూర్తయ్యాక తాను ఇంట్లో ఉన్నప్పుడు నిర్మాత ముక్త శ్రీనివాసన్ తనను కలిసినప్పుడు ఓ వీడియో క్యాసెట్ ఇచ్చి ఇందులో ఓ హిందీ సినిమా ఉందని, ఈ సినిమాను మీరు చూడాలని కమల్ చెప్పమన్నాడని ఇచ్చాడని తెలిపారు. నేను హిందీ సినిమాకు సరిపోకవచ్చని నిర్మాతతో చెప్పానని, ఆ తర్వాత కలిసినప్పుడు కూడా తాను శ్రీనివాసన్ తో అదే మాట చెప్పడంతో ఈ విషయాన్ని మీరే డైరెక్ట్ గా కమల్ తో చెప్పండని అన్నాడని తెలిపారు. ఆ తర్వాత కమల్ ను కలిసినప్పుడు అతను అసలు సమస్యేంటో అడిగాడని, అప్పుడు నా దగ్గర వేరే ఆలోచనలున్నాయని చెప్పానని, అలా నాయకన్ సినిమా మొదలైందని, థగ్ లైఫ్ విషయంలో కూడా అదే జరిగిందని, ఒక రోజు కమల్ ఫోన్ చేసి మనం కలిసి మూవీ చేద్దామన్నాడని ఆయన చెప్పారు. ఇన్నేళ్లుగా మణిరత్నం గారిని చూస్తున్నా. నాయకన్ టైమ్ లో ఆ మణిని కలవడం సంతోషంగానే ఉంది, ఇప్పుడు ఈ మణిని కలవడం కూడా సంతోషంగా ఉందని కమల్ అన్నారు. శింబును సినిమా బిడ్డగా చెప్పిన కమల్, అభిరామి తిరిగి సినిమాల్లోకి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్టార్‌డమ్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నిజాయితీగా చెప్పాలంటే ఆడియన్స్ ఇచ్చిన స్టార్‌డమ్ తనకెంతో ఇబ్బందిగా, అసౌకర్యంగా ఉందని అన్నారు. %సూశ్రీంశీ =ఘుం% - కేన్స్ 2025లో ఐష్ గీతా శ్లోకం ప్రదర్శన! స్టార్‌డమ్ ఉన్నప్పటికీ ఆడియన్స్ ను సంప్రదించడానికి తాను ప్రయత్నిస్తూనే ఉంటానని, థగ్ లైఫ్ నాయకన్ కంటే భారీ హిట్ అవుతుందని తాను నమ్ముతున్నట్టు కమల్ చెప్పారు.